653) లలిత

ప॥ ఒక్కడే యీజీవడు వొడలు మోపనివాడు । యెక్కడి కెక్కడిమాయ యేమిగట్టుకొనెనో ॥

చ॥ పొంచి గర్భమున మాసు పొదిగి వుండినపుడు । యెంచుకొని ముచ్చటాడ నెవ్వరున్నారు ।
అంచల బరగు కొనేయట్టి సంసారమిదియు । అంచుమోచి తానెంచు అణగుండెనో ॥

చ॥ నిచ్చ నిచ్చ రాతిరులు నిద్దురవోయేవేళ । ఇచ్చలు దా జేసేపను లేమున్నవి ।
కచ్చుపెట్టి తనమేన గాచుకొన్నకర్మములు । యెచ్చుకుందుల నాచోట నెందు వోయనో ॥

చ॥ బుద్దెరుగ బాలుడై పొత్తులలోనున్నపుడు । కొద్దిలేక తా నెవ్వరి గురుతెరుగు ।
అద్దుక శ్రీవేంకటేశు డంతర్యామై వుండి । తిద్దుక రాగానే కాక తెలివెందున్నదో ॥